RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana సంపుటి : 04 సంచిక :83 ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ మంగళవారం 24-02-2026 పేజీలు -6 వెల: రూ. 05.00

## ఎవరిపైనో వేటు?

- తిలక్ వర్మా.. అభిషేక్ శర్మా?
- ఓపెనర్‌గా సంజూకు చాన్స్!
- టీమిండియా కూర్పుపై చర్చ



న్యూఢిల్లీ

టీ20 వరల్డ్‌కప్ సూపర్-8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయం తర్వాత భారత జట్టు కూర్పుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జట్టులో మార్పులు చేయడానికి మేనేజ్‌మెంట్ సిద్ధమవుతున్నట్టుగా సంకేతాలు అందుతున్నాయి. ముఖ్యంగా ఫామ్ కోల్పోయి జట్టుకు భారంగా మారిన టాపార్డర్ బ్యాటర్లలో ఒకరిపై వేటువేసే ఆలోచనలో ఉన్నట్టు సహాయ కోచ్‌లు టెన్ డష్కాటే, సితాన్షు కోటక్ మాటలను బట్టి తెలుస్తోంది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌తోపాటు వన్‌డౌన్‌లో వస్తున్న తిలక్ వర్మ కూడా లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్లు కావడంతో.. ఈ కాంబినేషన్ అంతగా విజయవంతం కావడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో అభిషేక్ లేదా తిలక్‌లో ఒకరిపై వేటుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం వరుసగా విఫలమవుతున్న అభిషేక్ స్థానంలో సంజూ శాంసన్‌కు తుది జట్టులో చోటు కల్పించవచ్చు. ఇక, తిలక్ ఫామ్ కూడా మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది.

-మిగతా 2 లో

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

- ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు
- బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం
- బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 అక్షర వేదం

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగనున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని

-మిగతా 2 లో

## అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

- విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ
- జీఎంఆర్,ఫిక్కీ సంస్థలతో ఒప్పందం
- ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క



హైదరాబాద్, ఫిబ్రవరి 23 అక్షర వేదం

అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌తో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు.

-మిగతా 2 లో

## మే 11 నుంచి జనగణన

### 16 నుంచి అసెంబ్లీ

- 20న రాష్ట్ర బడ్జెట్
- ఆగస్టులో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- మెట్రో స్వాధీనానికి మంత్రివర్గ ఉపసంఘం
- రైతు భరోసాకు నిధులు విడుదల
- ప్రభుత్వోద్యోగులకు ప్రమాదబీమా
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 23 అక్షర వేదం

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 16వ తేదీ నుంచి జరగనున్నాయి. అదేరోజు గవర్నర్ ప్రసంగం, 20వ తేదీ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలిలో శాసనసభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో తొలి ఎజెండాగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల గురించి చర్చించినట్టు

-మిగతా 2 లో






## ఇండియా కూటమిలో నాయకత్వ మార్పు?

- రాహుల్ గాంధీని తప్పించాలి!..
- ఏ ఎన్నికల్లోనూ గెలువలేదని విమర్శలు
- తెరపైకి స్టాలిన్, మమతా బెనర్జీల పేర్లు
- డీఎంకే చీఫ్ బెటరన్న మణిశంకర్ అయ్యర్

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని దీటుగా ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి కుంటినడకన సాగుతున్నది. ముఖ్యంగా కూటమి వైఫల్యానికి ఇంతవరకు దానికి నేతృత్వం వహించిన రాహుల్ గాంధీ వైపే ముఖ్య పార్టీలు వేలెత్తి చూపుతున్నాయి. ఇది ఏర్పడిన తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ ఇండియా కూటమి గెలిచిన పాపాన పోలేదన్న విషయాన్ని అవి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇండియా కూటమి నాయకత్వ మార్పుపై మరోసారి చర్చకు తెరలేచింది. విపక్ష ఇండియా కూటమికి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సరిగ్గా సరిపోతారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ సోమవారం చేసిన వ్యాఖ్యలతో విస్తృతంగా చర్చ ప్రారంభమైంది.

-మిగతా 2 లో



## బంగ్లాదేశ్‌లో ఆగని దారుణాలు

- హిందూ దివ్యాంగురాలుపై సామూహిక అత్యాచారం
- స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు వెల్లడి
- ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఢాకా

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవు తున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది.ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

## తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

- రాష్ట్రంలో 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు
- తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

చెన్నై, ఫిబ్రవరి 23 అక్షర వేదం

తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పూర్తికావడంతో తుది జాబితాను ఎన్నికల సంఘం సోమవారంనాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకున్నారు. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు. తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా,

-మిగతా 2 లో

## నేడు, రేపు వర్షసూచన

- ఈదురుగాలులతో కూడిన వర్షం
- పలుచోట్ల రైతుల హర్షం
- కొన్నిచోట్ల నేలకొరిగిన పంటలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 అక్షర వేదం

రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారింది. పలు జల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడిం చారు. సోమవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల

-మిగతా 2 లో



## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- జమ్ముకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్
- ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం
- మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.
- ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి



శ్రీనగర్,

జమ్ముకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైపుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

## కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత

కామారెడ్డి, ఫిబ్రవరి 23 అక్షర వేదం

ఓవైపు కామారెడ్డిలో ఉద్రిక్తత కొనసాగుతున్న వేళ,కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్భంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో భూ వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి



సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు.

-మిగతా 2 లో

# ఎవరిపైనో వేటు?

మొదటి తరువాయి

అతడి ఆటలో ఆత్మవిశ్వాసం లోపించింది. ఒకవేళ కుడి చేతివాటం బ్యాటర్ సంజూతో ఓపెనింగ్ చేయిస్తే తిలక్‌ను తప్పించి.. అతడి స్థానంలో అభిషేక్‌ను చాన్సిస్తే ఎలా ఉంటుందనే వ్యూహంపై కూడా జోరుగా చర్చసాగుతోంది. కానీ, శాంసన్ వరుస వైఫల్యాల కారణంగానే కిషన్‌ను ఓపెనింగ్‌కు పంపాల్సి వచ్చిందనే విషయాన్ని గమనించాలి. మెగా టోర్నీలో ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లలో ఒకరు డకౌట్ కావడంతో.. ఆ ఒత్తిడి మిగతా బ్యాటర్లపై పడుతోందని డస్కాటే చెప్పాడు. సూర్యకుమార్, దూబేల ఆట నిరాశపర్చినా.. అభిషేక్, తిలక్ వైఫల్యాలను వెనకేసుకు రాలేమన్నాడు. ఫినిషర్‌గా రింకూకు తగిన అవకాశాలు లభించలేదనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. జింబాబ్వేతో మ్యాచ్‌లో పూర్తిస్థాయిలో సత్తాచాటడమే జట్టుముందున్న ఏకైక లక్ష్యమని పేర్కొన్నాడు. అక్షర్‌కు బదులు సుందర్‌కు అవకాశం కల్పించడం వ్యూహాత్మకమేనని తెలిపాడు. కాగా, అక్షర్‌ను తప్పిస్తున్నట్టు కోచ్, కెప్టెన్ ముందుగానే సమాచారం ఇచ్చారని కోటక్ చెప్పాడు.

# వికసిత బెంగాల్ బాధ్యత నాది

మొదటి తరువాయి

అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ది చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

మొదటి తరువాయి

ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమిలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్టీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహాగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం-పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

మొదటి తరువాయి

వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ÷-లకెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది., తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

# ఇండియా కూటమిలో నాయకత్వ మార్పు?

మొదటి తరువాయి





ఈ ప్రతిపాదనకు ఆ పార్టీలోని కొందరు సభ్యులు మద్దతు తెలుపగా, కాంగ్రెస్ ఉన్నత వర్గాలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ పదవి చేపట్టాలంటూ పలు పార్టీల నేతలు సూచించిన కొన్ని వారాల తర్వాత తాజాగా స్టాలిన్ పేరు తెరపైకి వచ్చింది.

స్టాలిన్ అయితే బెటర్

కూటమికి స్టాలిన్ నాయకత్వం వహించడం మేలు చేస్తుందని మణిశంకర్ అయ్యర్ సోమవారం పేర్కొన్నారు. 'ఒక్క తమిళనాడు సీఎం మాత్రమే 2029 ఎన్నికల్లో కూటమికి విజయాన్ని చేకూర్చగలరు' అని ఆయన గట్టిగా నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో 2029 ఎన్నికల లక్ష్యాన్ని సాధించడానికి దళపతి స్టాలిన్ కన్నా సరిగ్గా సరిపోయే నేత ఎవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇండియా కూటమి మనుగడకు మమతా బెనర్జీ కేంద్ర బిందువు అని అన్నారు. ఊరికే ఆ పదవిని పట్టుకుని ఉండకుండా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ చిన్న పార్టీలకు చెందిన ఎంకే స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ లేదా మరొకరికో ఆ పదవిని అప్పగించాలని సూచించారు.

మా నాన్నే సమర్థుడు

బీజేపీపై పోరాటానికి తమ పార్టీ అధినేత స్టాలినే నేతృత్వం వహించాలని డీఎంకే డిమాండ్ చేసింది. తమిళనాడులో కాంగ్రెస్ మిత్రపక్షంగా కొనసాగుతున్న డీఎంకే.. ఇండియా కూటమి నాయకత్వ మార్పును కోరుకుంటున్నది. పలు రాష్ట్రాలకు చెందిన నేతలు కూడా తన తండ్రి ఎంకే స్టాలిన్ కూటమికి నేతృత్వం వహించాలని కోరుతున్నారని ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ, ప్రజాపాలనలోనూ స్టాలిన్ ఒక ఉదాహరణగా నిలుస్తున్నారని ఆయన అన్నారు.

నాయకత్వ మార్పు జరగాల్సిందే

వరుస ఓటములతో కుదేలైన ఇండియా కూటమి ప్రస్తుత నాయకత్వాన్ని మార్చాల్సిందేనని పలు పార్టీలు తెగేసి చెబుతున్నాయి. నాయకత్వ మార్పునకు సంబంధించి అన్ని పార్టీలు చర్చలు జరపాల్సిన అవసరాన్ని శివసేన (యూబీటీ) ఉద్ఘాటించింది. 'కూటమిని ఏలేది స్టాలినా, మమతా బెనర్జీయా లేక మరొకరా అన్నది తర్వాత.. ముందు నాయకత్వ మార్పు గురించి కూటమిలో చర్చ జరగాలి' అని శివసేన పార్టీకి చెందిన సామ్నా ఎడిటోరియల్ ప్రశ్నించింది. కాగా, నాయకత్వ మార్పునకు సంబంధించి ఇంతవరకూ ఎలాంటి సమావేశం జరగలేదని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. మణిశంకర్ అయ్యర్ తన వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పారని అది తప్పు కాదన్నారు.

# మే 11 నుంచి జనగణన

మొదటి తరువాయి

సమాచారం. ఈ ఎన్నికలు రద్దు చేస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గానికి స్పష్టత ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులతో ఈ అంశంపై మాట్లాడేటప్పుడు కేంద్రం నుంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు రానప్పుడు వారి పరిస్థితి, ప్రాబల్యం, ఉనికి ఏంటి అనే అంశాలపై చర్చ జరిగిందేతప్ప, వాటిని ఎత్తివేయాలనే చర్చే జరగలేదని వివరించినట్టు సమాచారం. దీనిపై స్పందించిన కొందరు మంత్రులు ఈ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తంచేయగా, మరికొందరు మంత్రులు ప్రతిపక్షపార్టీలు కొన్ని చోట్ల బలంగా ఉన్నాయనీ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలు చెప్పుకోదగిన స్థాయిలో స్థానాల్ని గెలుచుకున్నాయని గుర్తుచేశారు. రైతుబంధు, స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి వాటికి నిధులు విడుదలచేసి ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని మరికొందరు మంత్రులు అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ విద్యార్థులకు మార్చి, ఏప్రిల్ నెలల్లో వరుసగా పరీక్షలు ఉన్నాయనీ, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ జనగణన ఉందనీ, అవన్నీ పూర్తి అయ్యాక ఆగస్టులో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్దామని చెప్పి, ఆ చర్చను ముగించినట్టు సమాచారం. అనంతరం రైతు భరోసా కోసం రూ.4వేల కోట్ల నిధుల విడుదలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులకు వివరించారు. పక్కన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి కూడా ఉన్నారు.

**మెట్రోకోసం మంత్రివర్గ ఉపసంఘం**

హైదరాబాద్ మెట్రోరైల్‌ను ఎల్అండ్‌టీ సంస్థ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకొనేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం స్వాధీన ప్రక్రియను పర్యవేక్షించడానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉపసంఘాన్ని నియమించారు. ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల



ఈక్విటీని ఏకమొత్తంగా చెల్లించి, రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకు వచ్చిన విషయాన్ని సీఎం మంత్రులకు వివరించారు. మెట్రోరైల్ ఆస్తులు, వాటి విలువను ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) పెట్టుబడి మదింపును చేసిందనీ, మెట్రో రైళ్లు, ట్రాక్‌లు, సిగలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలను మదింపు చేసి ఢిల్లీ మెట్రోరైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) ప్రాథమిక నివేదికలు ఇచ్చాయి. వీటిపై మంత్రివర్గంలో చర్చించారు.

మే 11 నుంచి జనగణన

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన-2027ను చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించింది. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపడుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మంత్రివర్గానికి వివరించారు. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను చెప్పారు. జనగణన కోసం రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు సహా దాదాపు 89 వేల మంది ఉద్యోగులు ఈ ప్రక్రియలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. రెండో దశ జనగణన ప్రక్రియను 2027 ఫిబ్రవరిలో చేపడతామన్నారు. దీనికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ప్రభుత్వోద్యోగులకు ప్రమాదబీమా**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచితంగా ప్రమాద బీమా పథకం వర్తింపచేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనికోసం ఉద్యోగులు, పెన్షనర్లు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. దీన్ని తొలివిడతలో సింగరేణి కాలరీస్, ట్రాన్స్‌కో ఉద్యోగులకు వర్తింపచేశారు. అక్కడ ఈ పథకం విజయవంతమైంది. దానితో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ ప్రమాదబీమాను అమలు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే సదరు ఉద్యోగి కుటుంబానికి ఒక కోటి 2లక్షల రూపాయల ప్రమాద బీమా పరిహారం అందుతుంది. సహజ మరణానికి 60 ఏండ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు. ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు ఉన్నారు. మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది.

**వైద్య విధాన పరిషత్ అప్‌గ్రేడ్**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (డీఎస్‌హెచ్)గా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. దీంతో పూర్తిస్థాయి ప్రభుత్వ విభాగ హోదా లభిస్తుంది. నిధుల కేటాయింపులో ప్రాధాన్యం పెరుగుతుంది. సర్జికల్స్, మెడిసిన్స్ కొనుగోలు వేగంగా జరుగుతుంది. డాక్టర్లు, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడంతో వైద్య సేవలు మెరుగుపడుతాయని క్యాబినెట్ భావించింది.

# నేడు, రేపు వర్షసూచన

మొదటి తరువాయి

చిరుజల్లులు కురిశాయి. మెదక్ జిల్లా తొగుట మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో మండలంలోని ఘనపూర్, గుడికందుల, వరదరాజుపల్లి, వెంక ట్రావుపేట తదితరగ్రామాల్లో పొద్దు తిరుగుడు, మొక్కజొన్న పంటలు నేల కొరిగినట్టు సమాచారం. కామారెడ్డి జిల్లా పిట్లం, అసిఫాబాద్ జిల్లా జైనూర్, సిర్పూర్, తలమడుగు, ఆదిలాబాద్‌లోనూ చిరుజల్లులు కురిశాయి. కాగా, మంగళవారం, బుధవారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

మొదటి తరువాయి

అయితే మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు. ఇదిలావుంటే కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య సవాళ్ల నేపథ్యంలో స్థానికంగా హైటెన్షన్ వాతావారణం నెలకొంది. సోమవారం జిల్లా కలెక్టర్‌తో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి భేటీ కావాలనున్నారు. తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో అందుకు సంబంధించిన సాక్ష్యాలు తీసుకురావాలంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను కాంగ్రెస్ నేతలు స్వీకరించారు. అందుకు సంబంధించిన సాక్ష్యాలను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మరోవైపు డిగ్రీ కాలేజీ భూముల విషయంలో తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని వెంకట రమణారెడ్డి ప్రకటించిన విషయం విదితమే. రాజీనామాకు సిద్ధం కావాలంటూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములపై స్పష్టత ఇవ్వాలంటూ అధికారులను బీజేపీ డిమాండ్ చేసింది. ఇలా ఇరు పార్టీనేతల విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంతో కామారెడ్డిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేపథ్యంలో పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. ఇరు పార్టీల నేతలను కలెక్టర్ కార్యాలయానికి పోలీసులు వెళ్లనిస్తారా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. బీజేపీ ఎమ్మెల్యేకు మద్దతుగా కామారెడ్డి వెళ్లేందుకు యత్నించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కామారెడ్డి వెళ్తుండగా.. ఆయన్నూ పెద్దశంకర్‌పేట వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం విదితమే.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- పలు సమస్యలపై వినతులు**
**స్వీ కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**




**అక్షర వేదం/జగిత్యాల ఫిబ్రవరి 23:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచా రణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అ దేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్ర జావాణి కార్యక్రమంలో ప్రజల నుం డి ఫిర్యాదులు, వినతులను అద నపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీ కరించారు. ఈ సందర్భంగా జిల్లా క లెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడు తూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జి ల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకో డానికి ప్రజావాణికి వస్తారని, అధి కారులు వారి శాఖల వారిగా స్వీ కరించిన ఫిర్యాదులపై సానుకూ లంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చే పట్టి పరిష్కారానికి చొరవ చూ పాలని అన్నారు. అర్జీలను ఎప్ప టికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్క రించాలని అధికారులను ఆదేశిం చారు. కాగా సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతు లు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్క రించే విధంగా తగు చర్యలు తీ సుకోవాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవె న్యూ బి.ఎస్. లత, జగిత్యాల, కో రుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికా రులు మరియు తదితరులు పాల్గొ న్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం




**జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్ర ణకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహణ**

**అక్షర వేదం/జగిత్యాల ఫిబ్రవరి 23:** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్ర ణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి జిల్లా కలె క్టర్ బి.సత్య ప్రసా ద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. జి ల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని పూ ర్తిగా అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్య లపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా వి ద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అ ధికారులను ఆదేశించారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగా హన పెంపొందిం చేందుకు ప్రత్యేక అవ గాహన కా ర్యక్రమాలు నిర్వహించాలని సూ చించారు. జిల్లాలో చట్టవిరుద్ధ కా ర్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినం గా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసా ద్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యా ల నియంత్రణ ను అత్యంత ప్రాధాన్యత గా తీసుకోవాలని సంబంధిత శాఖల అధి కారులకు సూచించారు. మాదకద్ర వ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరి యు వినియోగంపై కఠిన చర్యలు తీసు కోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్ప ష్టం చేశారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక ని ఘా ఏర్పాటు చేసి, యువత ను దారి తప్పించే వ్యక్తులపై కఠిన చ ట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించి వి ద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభా వాలపై స్పష్టమై న అవగాహన కల్పిం చాలని తె లిపారు. తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధు లు సమన్వయంతో పనిచేసి యువత ను రక్షించే బాధ్యత వహించాలని పేర్కొ న్నారు. గ్రామ స్థాయిలో నూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యా ల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కోవడంతో పాటు, బాధితులకు అవసర మైన పునరావాస సేవలు అందించేందు కు కూడా చర్యలు చేపట్టాలని అధికారు లకు ఆదే శించారు. సమాజంలోని ప్రతి ఒక్క రి సహకారంతో మాదకద్రవ్యాల ర హిత జిల్లాను నిర్మించగలమని క లెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లా డుతూ జిల్లాలో మాదకద్రవ్యాల ని యంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాద కద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన ని ఘా ఏర్పాటు చేశామని వెల్లడిం చారు. వి ద్యాసంస్థల పరిసరాల్లో ప్ర త్యేక పోలీసు బృందాలను మోహరించి, అనుమా నాస్పద వ్యక్తుల క దలికలపై నిరంతర పర్యవేక్షణ కొ నసాగిస్తున్నామని పేర్కొ న్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల విక్రయాలకు పా ల్పడే వారిపై కఠిన చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. జిల్లా సరిహద్దుల వద్ద తని ఖీలు మరింత క ట్టుదిట్టం చేసి, అ క్రమ రవాణాను అరి కట్టేందుకు ప్ర త్యేక చెక్‌పోస్టులు ఏర్పా టు చేసి నట్లు తెలిపారు. సమాచారం అం దించే వ్యక్తుల వివరాలను గోప్యం గా ఉంచి, వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు స్వ చ్ఛంద సంస్థలు పోలీసు శాఖతో సమన్వయం చేసి యువతలో అ వగాహన కల్పించేందుకు ముం దుకు రావాలని కోరారు. సమాజ సహకారం తోనే మాదకద్రవ్యాల ర హిత జిల్లాను నిర్మించగలమని జి ల్లా ఎస్పీ పేర్కొన్నా రు. ఈ సమా వేశంలో జిల్లా అదనపు క లెక్టర్ బి.రాజ గౌడ్, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కు మార్, జి ల్లా గ్రామీణ అభివృద్ధి అ ధికారి రఘువ రన్, జిల్లా వైద్య మ రియు ఆరోగ్య అధి కారి సుజాత, జిల్లా ఇంటర్మీడియట్ వి ద్యాధికారి నారాయణ, జిల్లా విద్యాధికా రి కె. రాము, సంబంధిత శాఖల అధికా రులు మరియు తదితరులు పాల్గొ న్నారు.

# జైపూర్ లో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం




**అక్షర వేదం జైపూర్ ఫిబ్రవరి 23** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యుల కోసం శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీ ఓ టీ ల ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలన, స్థానిక సంస్థల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, పారదర్శకత, గ్రామ సభల నిర్వహణ, శానిటేషన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై వార్డ్ సభ్యులకు సమగ్రంగా శిక్షణ అందించబడుతోంది. మొదటి విడతగా 23.02.2026 నుండి 27.02.2026 వరకు 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ ఇవ్వబడుతుంది. రెండవ విడతగా 04.03.2026 నుండి 08.03.2026 వరకు మరో 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ నిర్వహించబడుతుంది. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు హాజరై నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తమ సందేశంలో సూచించారు. ప్రజలతో సమన్వయం, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ అధ్యక్షత వహించగా, మండల తహసీల్దార్ వనజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, టీ ఓ టీ పి. సురేశ్, రమేష్, దేవేందర్,ఎం సురేశ్ లు, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ ఎస్.కె.ఎఫ్ బేరింగ్స్ స్వాధీనం



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (అక్షర వేదం) :** వినియోగదారులను తప్పుదారి పట్టిస్తూ, భారత దేశంలో అధిక నాణ్యత గల ఎస్.కే.ఎఫ్ బేరింగ్స్ ప్రతిష్టను దెబ్బతీస్తున్న నకిలీ ఉత్పత్తుల పెరుగుతున్న ముప్పును అరికట్టేందుకు తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పోలీసులు రాణిగంజ్ ప్రాంతంలో దాడులు నిర్వహించారని ఎస్.కె.ఎఫ్ బేరింగ్స్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ నగరంలో నకిలీ సరుకుల చలామణిని నియంత్రించడం, బ్రాండ్ విశ్వసనీయతను కాపాడడం లక్ష్యంగా అక్కడ మూడు దుకాణాలను లక్ష్యంగా చేసుకొని పోలిసు అధికారులు ఈ దాడులు నిర్వహించారని తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 1987 నకిలీ బేరింగ్స్ ముక్కలు, దాదాపు 2780 అవుటర్ బాక్స్ షీట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# బీసీలపై రోజు రోజుకు పెరుగుతున్న దాడులు

**-పసిపాపపై అగ్రవర్ణాలు భౌతిక దాడులకు పాల్పడడం బాధాకరం**
**-బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (అక్షర వేదం) :** రాష్ట్రంలో రోజు రోజుకు బీసీలపై, బహుజనులపై దాడులు పెరుగుతున్నాయని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన విలుకేశ్వరం చాకలి చంద్రకళ తన కుమారుడు గణేష్ కోడలు మాణిక్య రెండు నెలల పసిపాపతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన వారిపై అగ్రవర్ణాలు భౌతిక దాడులకు పాల్పడడం బాధాకర విషయమన్నారు. చిన్న పసిపాపపై దాడి చేసిన నిందితులను రిమాండ్ కు తరలించాలన్నారు. మల్లన్న స్వామి ఆలయంలో అగ్రవర్ణాలు కుట్ర పూర్వకంగానే దాడులు చేశారన్నారు. స్థానిక సర్పంచ్, అతని అనుచరులతో పాటు దాడులకు పాల్పడిన వారందరిని రిమాండ్ కు పంపాలన్నారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు.

# బాడీబిల్డింగ్ పోటీల్లో జైపూర్ హెడ్ కానిస్టేబుల్‌కు బంగారు పతకం




**అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 23** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్య 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ - 20 26 సైబరాబాద్ కమిషనరేట్లో జరిగిన 75 కిలోల కేటగిరి బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ నవీన్ కుమార్, ఎస్సై రాజశేఖర్ లు హెడ్ కానిస్టేబుల్ ని అభినందించారు.

# రామగుండం నగర మేయర్ ని సన్మానించిన టిఎన్జీఓ సంఘం...





**అక్షరవేదం**
**గోదావరిఖని: ఫిబ్రవరి23**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన మహంకాళి స్వామిని సోమవారం పెద్దపల్లి టిఎన్జిఓ సంఘం గజమాల శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ.. రామగుండం అభివృద్ధికి తాను అనునిత్యం కృషి చేస్తానని, ఉద్యోగ సంఘాలు ఇలా సత్కరించడం తనకి మరింత ప్రోత్సాహాన్ని అందించిందని కొనియాడారు. ఉద్యోగులు అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ సంఘాల జేఏసి చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధిని కాంక్షించే నాయకులు మేయర్ కావడం శుభపరిణామమని, ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని ప్రజలలోకి తీసుకువెళుతూ ప్రభుత్వ గౌరవాన్ని రెట్టింపు చేసేలా ఉద్యోగులు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, రామగుండం అధ్యక్షులు జగన్, శ్రీకాంత్ , అన్వేష్, నాగరాజు, అంజి , రామగుండం సీ డీ పీ ఓ లావణ్య, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎస్బిఐ బ్యాంక్ ఎదుట గోల్డ్ లోన్ బాధితుల నిరసన



**అక్షర వేదం, చెన్నూరు, ఫిబ్రవరి 23**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ(2)బ్రాంచ్ ఎదుట గోల్డ్ లోన్ బాధితుల నిరసన...బ్యాంక్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు.గత ఏడు నెలల నుండి మా బంగారం మాకు ఇవ్వకుండా బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసిన గోల్డ్ లోన్ భాదితులు.

# బొగ్గు నాణ్యతకు కృషి చేయాలి..


## సంస్థ మనుగడ- బొగ్గు నాణ్యత పై అవగాహన సదస్సు




**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి23**
గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుండి వస్తున్నటువంటి నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని బొగ్గు నాణ్యత, కస్టమర్ అవసరాల దృష్ట్యా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి – రాబోయే సవాళ్లను ఏ విధంగా అదిగమించాలనే అంశం పై సింగరేణి మార్కెటింగ్ క్వాలిటీ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రామగుండం రీజియన్ అధికారులకు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్ యల్. వి సూర్యనారాయణ, బి.వెంకన్న జాదవ్ ఐఆర్టిఎస్ ఈడి( కోల్ మూవ్ మెంట్ ) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మాట్లాడుతూ.. కస్టమర్స్ ని మనము ఏ విధంగా సంతృప్తి పరచాలి సంస్థ ఏ దిశగా అభివృద్ధి పథంలో వెళ్లాలి అనేదాని మీద సమీక్ష సమావేశంలో చర్చించాలన్నారు. అధికారుల నుండి క్షేత్ర స్థాయిలో పని చేసే ఉద్యోగికి కూడా నాణ్యత పై ప్రత్యేకమైన అవగాహనా అవసరమని తెలిపారు. ప్రస్తుతం రామగుండం రీజియన్ లో కస్టమర్స్ బొగ్గు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారని మార్కెట్ ను కాపాడుకొనేలా 100శాతం గ్రేడ్ సాటిస్ఫాక్షన్ సాధించేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీ1 జిఎం లలిత్ కుమార్, జిఎం మార్కెటింగ్ ఢ కో ఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్, అర్జీ రీజియాన్ లోని జనరల్ మేనేజర్లు రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్లు, వివిధ గనుల ఏజెంట్స్, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు ఏరియా కోల్ క్వాలిటీ అధికారులు, మైన్స్ క్వాలిటీ అధికారులు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి

**-కార్మిక శాఖ అధికారికి ఏఐటీ యూసీ యూనియన్ వినతిప త్రంఅందజేత**
**-కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఏఐటీయూసీ భ వన నిర్మాణ కార్మిక సంఘం జగి త్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేనీ గణేష్**




**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 23:**
ఏఐసిబిడబ్ల్యు జాతీయ కమిటీ ని ర్ణయం మేరకు ఫిబ్రవరి 23న ని ర్వహించనున్న ఆందోళన కార్య క్రమానికి సంబంధించి వినతి ప త్రం సోమవారం రోజున మెట్ పల్లి లోని కార్మిక శాఖ అధికారి (లేబర్ ఆఫీసర్) ఆర్ క్రిష్ణసాగర్ కి ఏఐ టీయూసీ ఆధ్వర్యంలో వినతి ప త్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిల్లా భవన నిర్మాణ కార్మికుల సం ఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ భవ న నిర్మాణ కార్మికుల సమస్యలను వివరిస్తూ ఎవరైతే కార్మికుడు మర ణిస్తారో సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రసూతి సహాయం, వివాహ కానుకలకు ఒక లక్ష రూపాయ లు పెంచాలనీ అలాగే డెత్ క్లైమ్ ఇ న్సూరెన్స్ ను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పారనీ దానిని వెంటనే ర ద్దు చేయాలనీ. సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల సభ్యులతో పాల కమండలిని వెంటనే నియమిం చాలనీ. తెలంగాణలో జీవో నెంబ ర్ 12 ను సవరించాలి అని అన్నా రు ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ నాయకులు ఎండి ఉస్మాన్, భ వన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశమేని గణేష్, సమీ ర్, ఖాతా వినయ్, మాతంగి శ్రావ ణ్, చౌదరి శివకుమార్, జనగాం ర మేష్, మారంపల్లి రాజశేఖర్, తు లసి రాజు తదితరులు పాల్గొ న్నారు

# బాల్క సుమన్‌ను జైల్లో పరామర్శించిన మాజీ మంత్రి

**అక్షర వేదం, మంచిర్యాల్, ఫిబ్రవరి 23**
ఆదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, లోక బాపురెడ్డిలతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఒక అరాచకమైన పాలన కొనసాగిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానం రోజుకు మితిమీరి పోతున్నది.మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో అనేక సంఘటనలు, గతంలో ఎన్నికలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ ప్రభుత్వంమే దౌర్జన్యానికి పాల్పడితే, ప్రజాస్వామ్యం ఎక్కడిది, ఈ రోజు ప్రధానంగా చూస్తే , మంచిర్యాల జిల్లాకు సంబంధించిన క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 22 స్థానాలకు గాను 14 స్థానాలతో పూర్తి స్థాయి మెజారిటీ ఉన్నప్పటికీ కూడా, అధికారం అడ్డం పెట్టుకొని స్థానిక మంత్రి వివేక్ వాల్ల కార్యకర్తలను వందల్లో దించి, లోపలి వెల్లకుండా అడ్డుకొని, 16,17 తేదీ ల్లో జరిగే ఎన్నికలు నిర్వహించ కుడా రెండు సార్లు వాయిదా వేసిన విషయాన్ని చూసి సభ్యసమాజం హర్షించదని ఆయన అన్నారు.దౌర్జన్యం చేసింది వాళ్లు, దాడులకు పాల్పడింది వాళ్లు, రాళ్ళ దాడి చేసింది వాళ్లు, కాన్వాయ్ తో వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, లోపలికి వెళుతుంటే నిరోధించడం జరిగింది.బిఆర్ ఎస్ కార్యకర్తలు,బాల్క సుమన్, మూల రాజిరెడ్డి గాని,



లోపటికి వెల్లకుండా, దాడి చేయించి, తిరిగి ప్రభుత్వం వాళ్ల చేతుల్లో ఉన్నది కాబట్టి, మా నాయకులు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ పైనే కేసులు పెట్టడం జరిగింది, కేసులు పెట్టడమే కాకుండా ఉద్యమం లో ఉన్న పాత కేసులు బయటకు తీసి, జైలు నుంచి బయటకు రాకుండా చేయాలని ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని చెప్పారు.ఈ రోజు సుమన్ కు సంబంధించి బేల్ హియరింగ్ ఉంది, కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు, సుమన్ పై పెట్టిన కేసుల్లో బెయిల్ సెక్షన్లు ఉన్నాయి , నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉంటే కూడా కస్టడీ పిటిషన్ దాఖలు చేసే ఆస్కారం ఉండదు. కానీ బాల్క సుమన్ విషయం లో కస్టడీకి తీసుకుని బెల్ దొరకకుండా చాలా కాలం జేల్లో ఉంచే కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు. గతం లో ఎలాంటి ఎన్నికలు వచ్చినా సజావుగా జరిగేవి, కానీ ఇప్పుడు చూస్తే పూర్తిగా దౌర్జన్య పూరితమైన, విద్వేషాలను రెచ్చగొట్టే పద్దతుల్లో నిర్వహించారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో క్లియర్ గా మెజారిటీ ఉన్నప్పటికీ, బాల్క సుమన్ జైల్లో ఉంటే ఈ ఎన్నికలు చేసుకోవచ్చు, ప్రలోభాలకు గురి చేయవచ్చు, కౌన్సిలర్ లను ఏవిధంగానైన తీసుకుపోవచ్చు, ఎన్నికల జరిగేంతవరకు సుమన్ ను జైల్లో పెట్టాలని ప్రయత్నం జరుగుతోంది ఇలా చేయడం ప్రజాస్వామ్యంలో సరియైనది కాదు. గతం లో ఏ ముఖ్యమంత్రి కావచ్చు, మంత్రులు కావచ్చు, గతం లో మేము అధికారంలో ఉన్న ఏనాడూ దౌర్జన్యం పూరితమైన విధానాలకు పాల్పడలేదు. రాష్ట్రంలో ఇటివల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన స్థానాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల జోక్యం చేసుకుని పోలీసులను కార్యకర్తల్లా వాడుకుని గెలిచిన వారిని ప్రలోభాలకు గురి చేస్తు, మున్సిపాలిటీలను కైవసం చేసుకోకుండానే ప్రయత్నాలు జరిగాయి, గతం లో ఇలాంటి ఎన్నడూ చూడలేదు, ప్రభుత్వం విధానం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పెట్టుకుని తిరుగుతూ ఉంటాడు, కానీ ఇక్కడ రాజ్యాంగం వ్యతిరేకంగా పని చేస్తారు ఇలాంటి విధానాలను ప్రజలు సహకరించాలని, ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు ఈ ముఖ్యమంత్రికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అలాగే సుమన్ బేషరతుగా క్షమాపణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.'

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం


**జోగిపేట వాసికి జీవనాధారంగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**అందోల్ నియోజకవర్గం,అక్షర వేదం**
సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న సంకల్పాన్ని మరోసారి కార్యరూపంలో చూపిస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను అందజేశారు.జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం దీర్ఘకాలంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. ఇప్పటికే లక్షల



రూపాయలు ఖర్చు చేసి, ప్రతినెలా రూ.10 వేల వ్యయంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్ అద్దెకు తీసుకుంటున్న కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్‌ను అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ చర్య మరోసారి స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.





**పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత.**
**కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116రూపాయల ఆర్థిక సహాయం.**
**సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు.**
**అవినీతి, అక్రమాలు లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.**
**నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు సూపరిపాలన అందించడమే లక్ష్యం**
**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

అక్షర వేదం ఉమ్మడి వరంగల్ జిల్లా ఫిబ్రవరి 23:-
లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 39మంది కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 04వేల 524రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అయిన సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మార్చి మొదటి వారంలో లింగాల ఘనపూర్ మండల సర్పంచ్ లందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆ సమావేశంలో మండలానికి సంబందించిన అన్ని అభివృద్ధి పనులపై వివరంగా చర్చించుకుందామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పేద వర్గాల సంక్షేమనికి, సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలో ప్రాసెస్ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని, సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. మీకు రావలసిన ప్రభుత్వ పథకాలు మీ ఇంటికే వస్తాయని తెలిపారు. అవినీతి అక్రమాలను తగ్గించి సుపరిపాలన అందిస్తూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వేగంగా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో మీ అందరి సహకారం కావాలని, మీ అందరి భాగస్వామ్యం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల ఎల్.ఓ.సి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.**



అక్షర వేదం ఉమ్మడి వరంగల్ జిల్లా ఫిబ్రవరి 23:-
హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లోని కడిపికొండ కు చెందిన దామెరుప్పుల సురేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న పథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి మంజూరైన రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్.ఓ.సీ కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్.ఓ.సి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్.ఓ.సి ల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలు దామెరుప్పుల సురేష్ కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

పెబ్బేరు, ఫిబ్రవరి 23 అక్షర వేదం
పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామ స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనదారున్ని ట్రాక్టర్ ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాతపల్లి గ్రామానికి చెందిన కిషోర్ కుమార్ (25) అనే యువకుడు అయ్యవారిపల్లె నుండి పాతపల్లి వస్తున్న క్రమంలో పాతపల్లి గ్రామ స్టేజి సమీపానికి 200 మీటర్ల దూరంలో ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కిషోర్ కుమార్ తలకు గాయాలైనట్లు తెలిపారు. గాయపడ్డ అతన్ని ప్రమాద స్థలం నుండి వెంటనే పెబ్బేరు పట్టణంలోని సరోజినీ హాస్పిటల్ కు తీసుకెళ్ళగా, పరిస్థితి విషమించటంతో వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి కిషోర్ కుమార్ చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనన్నట్లు ఎస్సై తెలిపారు.





# ఉమ్మడి వరంగల్ జిల్లాలో అకాల వర్షాలు...!

**పంట నష్టపోయిన రైతులు**



ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 23 అక్షర వేదం
ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వడగళ్ల వాన పడటంతో ప్రజలు భయాందోళనకు గురైనారు. ఈ అకాల వర్షంతో చేతికొచ్చిన పత్తి, మిర్చి పంటలు నేలపాలవడంతో రైతులు కన్నీరు పర్యంత్రం అవుతున్నారు. పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# పర్యాటకులను ఆకట్టుకుంటున్న కాకతీయుల కాలం నాటి మెట్ల బావి



ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 23 అక్షర వేదం
వరంగల్ నగరంలోని కాకతీయుల కాలం నాటి మెట్ల బావి పర్యాటకులను ఆకట్టుకుంటుంది. ఈ బావిలో కాకతీయుల శిల్పకళా సంపద కనిపిస్తుంది. ఈ బావి చత్రస్రాకారంలో ఉంటుంది. బహులాంతస్తులో బావి శిథిలావస్థకు చేరింది. రెండు సంవత్సరాల క్రితం ఈ బావిని 49 లక్షలతో పునరుద్ధరణ పనులు చేపట్టి పూర్తి చేశారు .వరంగల్ ఖిలా నుంచి ఈ బావికి రుద్రమదేవి సొరంగ మార్గాన్ని వచ్చి స్నానమాడే వారిని స్థానికులు పేర్కొంటున్నారు.

# విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్పు లక్ష్యం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 23 అక్షర వేదం
గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థులలోని క్రీడా ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్పు లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్పు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా జరిగిన క్రీడా పోటీలకు ఎంపికైన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

# సీనియర్ సిటిజన్స్ సేవాసమితి పదవ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి**





చైతన్యపురి ఫిబ్రవరి23 అక్షర వేదం
చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ సేవాసమితి వారి పదవ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్ల సంక్షేమం,భద్రత మరియు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వివిధ సేవలను, పథకాలను అందిస్తున్నాయి అని అన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు,పెన్షన్లు,రైల్వే/బస్సు రాయితీలు మరియు 65 ం వయస్సు వారికి ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి సీఐ సైదులు, ద్వారకాపురం సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు ప్రసాద్, రాఘవ రెడ్డి,పానకాల రావు,లక్ష్మీ నారాయణ,సురేష్ నాయుడు, శ్రవణ్, విశ్వనాథ్, శ్రీనివాస్, కేవస్ శాస్త్రి, రంగాచారి, సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగింది.



# హిట్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్న చిట్టి..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయం ఉన్నా అదృష్టం లేని ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు వారిలో ఫరియా అద్బుల్లా ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. కానీ ఆఫర్స్ మాత్రం అనుకున్నంతగా అందుకోలేకపోతుంది. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఫరియా అద్బుల్లా. తొలి సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో అందం, అమాయకత్వంతో కట్టిపడేసింది. సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. అవకాశాలు అయితే వచ్చాయి కానీ హిట్స్ మాత్రం పడలేదు. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఆ మధ్య శ్రీ సింహతో కలిసి నటించిన మత్తువదలరా 2 సినిమా ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. కానీ ఆతర్వాత అన్ని ఫ్లాప్ అయ్యాయి. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్ లోనూ మెప్పించింది ఈ అమ్మడు. బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది ఫరియా. అలాగే అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్, నవీన్ పోలిశెట్టి ఒకరాజు ఒక రాణి సినిమాలో గెస్ట్ రోల్స్ లనూ నటించింది చివరిగా గుర్రం పాపి రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది. ఈ బ్యూటీ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



# ఆ హీరో అంటే పిచ్చి.. ఒక్కసారైనా అతనితో కలిసి నటించాలి..

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ లోకి అడుగుపెట్టి సక్సెస్ అయిన వారు చాలా మంది ఉన్నారు వారిలో మృణాల్ ఠాకూర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ తొలి సినిమాతోనే టాలీవుడ్ లో ఫ్యాన్స్ ను సొంతం చేసుకుంది. హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సీతారామం సినిమాతో ఎంట్రీ ఇచ్చి భారీ విజయాన్ని అందుకుంది. తొలి సినిమాతోనే కుర్రాళ్లు ఈ అమ్మడికి ఫిదా అయ్యారు. ఆతర్వాత నాని హీరోగా వచ్చిన హాయ్ నాన్న సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలోనూ తన నటనతో ఆకట్టుకుంది. ఈ రెండు సినిమాలు విజయం సాధించిన తర్వాత విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దాంతో మృణాల్ స్పీడ్ కు బ్రేకులు పడ్డాయి. విజయ్ దేవరకొండ సినిమా తర్వాత తెలుగులో పెద్దగా సినిమాల్లో నటించలేదు మృణాల్. కానీ హిందీలో సినిమాలు చేస్తుంది. ప్రభాస్ కల్కి సినిమాలో ఓ చిన్న పాత్రలో కనిపించింది. ఇక ఇప్పుడు అడవి శేష్ తో కలిసి డెకాయిట్ అనే సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానింది. ఈ సినిమాతో పాటు మరో తెలుగు సినిమాలోనూ మృణాల్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్.. అలాగే తమిళ్ లోనూ ఈ చిన్నది ఆఫర్స్ అందుకుంటుంది. కాగా మృణాల్ రీసెంట్ గా టాలీవుడ్ స్టార్ హీరో, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 6టాలీవుడ్ లో అల్లు అర్జున్ అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. అల్లు అర్జున్ అంటే తనకు చాలా అభిమానం అని.. ఆయన డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంటాయని చెప్పుకొచ్చింది. అలాగే ఆయనతో కలిసి ఒక్క సినిమా అయినా చేయాలన్నది తన కోరిక అంటూ మనసులోని మాట బయట పెట్టింది మృణాల్. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతోన్న సినిమాలో అవకాశం దొరికితే ఎంతో సంతోషిస్తానని చెప్పుకోచిందని మృణాల్. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# అలాంటివాటిని నా దగ్గరకు కూడా రానివ్వను..

స్టార్ హీరోయిన్ సమంత ఇప్పుడు సినిమాల స్పీడ్ పెంచేశారు. ఓ వైపు నిర్మాతగా మరో వైపు హీరోయిన్ గా నటిస్తూ బిజీగా ఉన్నారు. మొన్నామధ్య శుభం అనే సినిమాతో నిర్మాతగా మారి మంచి విజయాన్ని అందుకుంది సామ్. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మరోసారి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతుంది. మా ఇంటి బంగారం అనే సినిమాతో సామ్ రానుంది. ఈ సినిమా లేడీ ఓరియెంటెడ్ కథతో తెరకెక్కిందని తెలుస్తుంది. పెళ్లి తర్వాత సమంత నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం.. ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే సామ్ తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించింది. అభిమానులు అడిగిన ప్రశ్నలకు సామ్ ఆసక్తికర సమాదానాలు పంచుకుంది. కాగా సోషల్ మీడియాలో వచ్చే పాజిటివ్ అలాగే నెగిటివ్ రియాక్షన్స్ మీద కామెంట్స్ అని ఓ నెటిజన్ అడగ్గా సామ్ ఆసక్తికర సమాధానం చెప్పింది. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నాపై పెద్దగా ఎఫెక్ట్ చూపించావు. నేను వాటిని పట్టించుకోను. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను అని తెలిపింది. అంతే కాదు నేను మిమ్మల్ని బ్లాక్ చేశాను అంటే నేను బాధపడ్డట్టు కాదు.. మీలాంటి వారికి నా దాగ్గర చోటు లేదు అని అర్ధం అని తెలిపింది సామ్. అదేవిధంగా.. మరో నెటిజన్ మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటి అని అడగ్గా.. దానికి సమాధానమిస్తూ.. నాకు బాగా నవ్వు వస్తే కిందపడి మరీ నవ్వుతాను అని తెలిపింది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. మెడిటేషన్ చేస్తానని తెలిపింది సమంత. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. సమంత విషయానికొస్తే ఇటీవలే రాజ్ ను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి వివాహం చాలా సింపుల్ గా జరిగింది.



# రిలీజ్ డేట్ లేకుండానే.. అడివి శేష్ డెకాయిట్ మ్యూజికల్ ప్రమోషన్స్




టాలీవుడ్ హీరో అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబోలో వస్తున్న చిత్రం డెకాయిట్ . షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. ధురంధర్ 2, టాక్సిక్ సినిమాలతో పోటీ వల్ల పక్కకు తప్పుకుంది. కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించాల్సి ఉంది. రిలీజ్ డేట్‌పై డైలామా కొనసాగుతుంటే.. మరోవైపు మేకర్స్ మాత్రం మ్యూజికల్ ప్రమోషన్స్‌కు రెడీ అయ్యారు.కొత్త విడుదల తేదీ ప్రకటించకుండానే ఫిబ్రవరి 27న డెకాయిట్ ఫస్ట్ సింగిల్ Rubaaro ట్రాక్‌ను లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరి ఈ రొమాంటిక్ ట్రాక్‌తోనైనా విడుదల తేదీపై క్లారిటీ ఇస్తారేమో చూడాలంటున్నారు సినీ జనాలు. తాజా టాక్ ప్రకారం ఏప్రిల్ ఫస్ట్ హాఫ్‌లో డెకాయిట్ విడుదలయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జాన్ మేరీ ఖాన్, కామాక్షి భాస్కర్ల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# అల్లువారింట పెళ్లి సందడి పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానం




అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్-నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ -నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.